www.aksharadarbar.com
శుక్రవారం 08, మార్చి 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :35 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

శంభో శంకరా!

- వైభవంగా మహా శివరాత్రి వేడుకలు
- శివ నామ స్మరణతో మార్మోగిన ఆలయాలు
- భారీగా తరలివచ్చిన భక్తులు
- జాగారాలు, పూజలతో సందడి
- పూజల్లో పాల్గొన్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు

ఉమ్మడి జిల్లాలోని శైవ ఆలయాలు శివనామ స్మరణతో హోరెత్తాయి.. మహా శివరాత్రి వేడుకల సందర్భంగా భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా జరిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తిలకించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హనుమకొండలోని వేయి స్తంభాల గుడి, భద్రకాళి టెంపుల్, వెంకటాపురం మండలంలోని రామప్ప ఆలయాన్ని సందర్శించారు. కాళేశ్వరంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, ఎస్పీ, అడిషన్ కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శుక్రవారం మహా శివరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్నారు.

3

బలరాంకే ఛాన్స్

మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థిగా మాజీ కేంద్ర మంత్రి

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఫస్ట్ లిస్ట్ రిలీజ్
- నాలుగు పార్లమెంటు స్థానాలకు అభ్యర్థుల ఖరారు

పార్లమెంట్ ఎన్నికలకు షెడ్యూలు విడుదలయ్యే గడువు సమీపించడంతో ప్రధాన రాజకీయ పార్టీలు అభ్యర్థులను ఖరారు చేయడంపై ఫోకస్ పెట్టాయి. ఇప్పటికే తెలంగాణలో బీజేపీ 9 పార్లమెంటు నియోజకవర్గాలకు తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించి ముందంజలో ఉంది. బీఆర్ఎస్ కూడా ఐదు లోక్ సభ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. తాజాగా కాంగ్రెస్ పార్టీ శుక్రవారం సాయంత్రం 4 పార్లమెంటు స్థానాలకు తమ పార్టీ అభ్యర్థులను తొలి జాబితా విడుదల చేసింది. ఫస్ట్ లిస్టులో మహబూబాబాద్ నుంచి మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్, నల్గొండ నుంచి కుందూరు రఘువీర్ రెడ్డి, మహబూబ్నగర్ నుంచి చల్ల వంశీ చంద్ రెడ్డి, జహీరాబాద్ నుంచి సురేష్ షెట్కార్ పేర్లను కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది.

– అక్షర దర్బార్, మహబూబాబాద్

2

బీఆర్ఎస్‌కు మరో షాక్!

కారు దిగి కమలంలోకి వెళ్లనున్న మాజీ ఎంపీ సీతారాంనాయక్

- కేంద్రమంత్రితో భేటీ
- బీజేపీలోకి ఆహ్వానించిన కిషన్ రెడ్డి
- బీఆర్ఎస్ లో గుర్తింపు లేదన్న మాజీ ఎంపీ
- గౌరవం ఉన్నచోటికి వెళ్తానని స్పష్టం

బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్. మహబూబాద్ మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీరా సీతారాంనాయక్ బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పడానికి నిర్ణయం తీసుకున్నారు. కారు దిగి కమలం పార్టీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి తన వరంగల్ పర్యటనలో భాగంగా శుక్రవారం సాయంత్రం హనుమకొండలోని మాజీ ఎంపీ సీతారాం నాయక్ ఇంటికి చేరుకున్నారు. ఆయన ఇంట్లో సీతారాం నాయక్ తో భేటీ అయ్యారు. అనంతరం కిషన్ రెడ్డి, సీతారాం నాయక్ మీడియాతో మాట్లాడారు. పార్టీలో చేరికపై చర్చించారు.. సీతారాంనాయక్ వస్తే బీజేపీలోకి చేర్చుకుంటామని కిషన్ రెడ్డి ప్రకటించారు.

– అక్షర దర్బార్, హనుమకొండ

2

గిరిజనుల్లో అక్షరాస్యత పెంచాలి

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- ములుగులో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ క్యాంపస్ ప్రారంభం
- పాల్గొన్న మంత్రి సీతక్క, ఎంపీ కవిత

4

సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి జాతీయ అవార్డు

అభినందనలు తెలిపిన సంస్థ సీఎండీ ఎన్.బలరాంనాయక్

3

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

బీఆర్ఎస్‌కు మరో షాక్

- మాజీ ఎంపీ సీతారాం నాయక్‌తో కేంద్రమంత్రి భేటీ
- బీజేపీలోకి ఆహ్వానించిన కిషన్ రెడ్డి
- బీఆర్ఎస్‌లో గుర్తింపు లేదన్న సీతారాం నాయక్
- గౌరవం ఉన్నచోటికి వెళ్తానని స్పష్టం

అక్షర దర్బార్, హనుమకొండ: బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్. మహబూబాబాద్ మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీరా సీతారాంనాయక్ బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పడానికి నిర్ణయం తీసుకున్నారు. కారు దిగి క మలం పార్టీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. ఈ నే పథ్యంలో కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి వ రంగల్ పర్యటనలో భాగంగా శుక్రవారం సాయంత్రం హనుమకొండలోని మాజీ ఎంపీ సీతారాం నాయక్ ఇంటికి వెళ్లి, ఆయనతో భేటీ అయ్యారు. అనంతరం కిషన్ రెడ్డి, సీతారాం నాయక్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ గిరిజన రిజర్వేషన్ల కోసం సీతారాంనాయక్ పోరాటం చేశారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. సీతారాంనాయక్ వస్తే బీజేపీలోకి చేర్చుకుంటామని ప్రకటించారు.

బీఆర్ఎస్ లో గుర్తింపు లేదు..

గత కొన్నేళ్లుగా బీఆర్ఎస్ పార్టీలో తనకు తగిన గుర్తింపు ఇవ్వలేదని, తనకు గౌరవం ఉన్నచోటికి వెళ్తానని సీతారాం నాయక్ ప్రకటించారు. కిషన్ రెడ్డి తనను బీజేపీలోకి ఆహ్వానించారు. త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తా.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మా ఇంటికి రావడం సంతోషంగా ఉందని, నా కృషిని గుర్తించిన మంత్రికి ధన్యవాదాలు అన్నారు. సీతారాం నాయక్ గతంలో బీఆర్ఎస్ మానుకోట ఎంపీగా ఎన్నికయ్యారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

12న రాష్ట్ర స్థాయి మహిళా సదస్సు

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

అక్షరదర్బార్, హైదరాబాద్: ఈ నెల 12న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండులో లక్ష మంది స్వయం సహాయక బృందాల మహిళలతో రాష్ట్ర స్థాయి మహిళా సదస్సును నిర్వహించనున్నట్లు సీఎస్ శాంతి కుమారి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న మహిళా సదస్సు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. సదస్సుకు సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతారని సీఎస్ తెలిపారు.

మృతుడి కుటుంబానికి నాగుర్ల పరామర్శ..

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన రాజేశ్వర్ రావు (85) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. కాగా, తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మృతుడు రాజేశ్వర్ రావు భౌతిక కాయానికి నివాళులర్పించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనవెంట ఉమ్మడి వరంగల్ జిల్లా రైతు రక్షణ సమితి అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, ఉప సర్పంచ్ ధర్మారావు, బీఆర్ఎస్ గ్రామ కార్యదర్శి నాగుర్ల రాజీరు, బైరెడ్డి రాజిరెడ్డి, సూరవు శివరావు, లాటికే శ్రీనివాస్, సూరవు దయాకర్ ఉన్నారు.

మహబూబాబాద్ అభ్యర్థిగా బలరాం నాయక్

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఫస్ట్ లిస్టు రిలీజ్
- నాలుగు స్థానాలకు అభ్యర్థుల ఖరారు

అక్షర దర్బార్, మహబూబాబాద్: పార్లమెంట్ ఎన్నికలకు షెడ్యూలు విడుదలయ్యే గడువు సమీపించడంతో ప్రధాన రాజకీయ పార్టీలు అభ్యర్థులను ఖరారు చేయడంపై ఫోకస్ పెట్టాయి. ఇప్పటికే తెలంగాణలో బీజేపీ 9 మంది అభ్యర్థులను ప్రకటించి ముందంజలో ఉంది. బీఆర్ఎస్ కూడా ఐదు లోక్ సభ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. తాజాగా కాంగ్రెస్ పార్టీ శుక్రవారం సాయంత్రం నలుగురు అభ్యర్థులతో తొలి జాబితా విడుదల చేసింది. ఫస్ట్ లిస్టులో మహబూబాబాద్ నుంచి మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్, నల్గొండ నుంచి కుందూరు రఘువీర్ రెడ్డి, మహబూబ్ నగర్ నుంచి చల్ల వంశీ చంద్ రెడ్డి, జహీరాబాద్ నుంచి సురేష్ షెట్కార్ పేర్లను ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ ఇంకా 13 స్థానాలకు అభ్యర్థులను వెల్లడించాల్సి ఉంది. బలరాం నాయక్ గతంలో మహబూబాబాద్ లోక్ సభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొంది కేంద్ర మంత్రివర్గంలో స్థానం దక్కించుకున్నారు. ఆ తర్వాత మహబూబాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన బలరాం నాయక్ బీఆర్ఎస్ అభ్యర్థుల చేతిలో ఓడిపోయారు. మరోసారి బలరాం నాయక్ మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రంగంలోకి దిగారు. ములుగు మండలానికి చెందిన ఆయన కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా వ్యవహరిస్తున్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపనకు భూమి పూజ

అక్షర దర్బార్, ఏనుమాముల : నగరంలోని 14వ డివిజన్ఎస్ఆర్నగర్లో శ్రీభూలక్ష్మీ సమేత భువనేశ్వర స్వామి బొడ్రాయి ప్రతిష్టకు శుక్రవారం భూమి పూజను నిర్వహించినట్లు ప్రతిష్ట కమిటీ సభ్యులు కేతిరి రాజశేఖర్, అంబాల సత్యం, పసులాది మల్లయ్య, ముడుసు నర్సింహులు తెలిపారు. ఈ నెల 11 నుంచి 13 వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, నగర కార్యదర్శి బాసుమియా, రహేలా, మచ్చర్ల స్టాలిన్, కొత్తకొండ రాజు, దామెర కష్ణ, ఆడెపు అశోక్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజలో పాల్గొన్న కమిటీ సభ్యులు

క్రికెట్ కిట్లు అందజేత..

అక్షర దర్బార్, నర్సంపేట : దాసరపల్లి గ్రామానికి చెందిన దాసరి సాంబరెడ్డి జ్ఞాపకార్థం డీఆర్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మండలంలోని కమ్మపల్లి, బాంజీపేట, చంద్రయ్య పల్లి గ్రామాల్లో క్రీడాకారులకు శుక్రవారం క్రికెట్ కిట్లను అందజేశారు. ట్రస్టు వ్యవస్థాపకులు దాసరి రాజిరెడ్డి మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో ప్రతి గ్రామానికి డీఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

క్రికెట్ కిట్లను అందజేస్తున్న ట్రస్టు నిర్వాహకులు

వైభవంగా శివ కల్యాణం..

పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే రేవూరి

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి వేడుకలకు శుక్రవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన శివపార్వతుల కల్యాణోత్సవానికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కాగా, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులకు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.

ఎమ్మెల్యేకు చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ నిర్వాహకులు

లక్ష్య సాధనకు పాటుపడాలి

అక్షర దర్బార్, దుగ్గొండి : విద్యార్థులు లక్ష్యసాధనకు పట్టుదలతో కృషి చేయాలని ఎన్నారై రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం దుగ్గొండి మండలం మల్లంపల్లి కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఏబీవీఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, స్కేల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నారై రాజ్ కుమార్ మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సంసిద్ధం కావాలని అన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారిని మంజుల ఉన్నారు.

విద్యార్థులకు ప్యాడ్లు అందజేస్తున్న ఎన్నారై రాజ్ కుమార్

హోమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

వేయి స్తంభాల కళ్యాణ మండపం ప్రారంభం

అక్షర దర్బార్, హనుమకొండ: శివరాత్రి పర్వదినం సందర్భంగా కేంద్ర సాంస్కృతిక శాఖ, పర్యాటకశాఖ మంత్రి కిషన్ రెడ్డి హనుమకొండలోని వేయి స్తంభాల గుడిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పునర్నిర్మించిన కళ్యాణ మండపాన్ని శుక్రవారం ప్రారంభించారు. అనంతరం కళ్యాణ మండపంలో జరిగిన శివ పార్వతుల కళ్యాణంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకతీయుల కాలం నాటి చారిత్రక కట్టడాన్ని పునర్నిర్మించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వేయి స్తంభాల ఆలయాన్ని 1324వ సంవత్సరంలో నిర్మించారని, ఇంతటి చారిత్రక ఆలయంలోని కళ్యాణమండపాన్ని మరలా పునర్నిర్మించినట్లు తెలిపారు. మరో వెయ్యేళ్లు పటిష్టంగా ఉండే విధంగా నిర్మించారని అన్నారు. కార్యక్రమంలో శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా అడిషనల్ డైరెక్టర్ రీజినల్ డైరెక్టర్, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

భద్రకాళి ఆలయంలో పూజల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

కాళేశ్వరం ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

కాశీబుగ్గ శివాలయంలో పూజల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

హరహర మహాదేవ..!

- వైభవంగా మహా శివరాత్రి వేడుకలు
- శివ నామ స్మరణతో మార్మోగిన ఆలయాలు
- భారీగా తరలివచ్చిన భక్తులు
- జాగారాలు, పూజలతో సందడి
- పూజల్లో పాల్గొన్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు

ఉమ్మడి జిల్లాలోని శైవ ఆలయాలు శివనామ స్మరణతో హోరెత్తాయి.. మహా శివరాత్రి వేడుకల సందర్భంగా భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా జరిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తిలకించారు. ఆలయాల్లో వేద పండితులు, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది.

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు

అక్షర దర్బార్, హనుమకొండ : కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి తన రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం హనుమకొండ, ములుగు జిల్లాల్లో పర్యటించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని హనుమకొండలోని వేయి స్తంభాల గుడి, భద్రకాళి టెంపుల్, వెంకటాపురం మండలంలోని రామప్ప ఆలయాన్ని సందర్శించారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొని రుద్రేశ్వర స్వామి, భద్రకాళి అమ్మవారిని, రామలింగేశ్వర స్వామిని కుటుంబ సభ్యులు, బీజేపీ నేతలు, కార్యకర్తలతో కలిసి దర్శించుకున్నారు. ఆలయాల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. బీజేపీ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలువురు ముఖ్య నేతలు కిషన్ రెడ్డి వెంట ఉన్నారు.

కాళేశ్వరంలో మంత్రి దుద్దిళ్ల పూజలు..

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తుల శివనామ స్మరణతో శైవ ఆలయాలు మార్మోగాయి. కాళేశ్వరానికి భక్తులు పోటెత్తారు. గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి, కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కాళేశ్వరంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, ఎస్పీ, అడిషన్ కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు.

శివరాత్రి ఉత్సవాల్లో కొండా సురేఖ

అక్షర దర్బార్, వరంగల్ : రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శుక్రవారం మహా శివరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆమె వరంగల్ దేశాయిపేట, కాశిబుగ్గ, వరంగల్ లో గల చారిత్రక ఆలయాలను సందర్శించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బుద్దారంలో వైభవంగా కళ్యాణం

పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్ దంపతులు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం గణపురం మండలం బుద్దారం గ్రామంలో శ్రీ పర్వత వర్ధిని సహిత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన పార్వతీ – పరమేశ్వరుల కల్యాణ మహోత్సవంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, గణపురం జెడ్పీటీసీ పద్మ పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు శేషాచార్యులు ఆధ్వర్యంలో కళ్యాణ వేడుక కనులపండువగా జరిగింది.

నర్సంపేటలో భక్తుల పూజలు..

అక్షర దర్బార్, నర్సంపేట దుగ్గొండి : నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా భక్తులు శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. శివ భక్తులు ఉపవాస దీక్షలతో శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగురంగుల విద్యుత్ దీపాలతో ఆలయాలను ముస్తాబు చేశారు.

రేగొండలో..

అక్షర దర్బార్, రేగొండ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం రేగొండ, గోరికొత్తపల్లి మండలాల్లో భక్తులు శివాలయాల్లో పూజలు నిర్వహించారు. రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామంలో బుగులోని కొండ శివాలయంలో భక్తులు పూజలు చేసి జాగారాలు చేశారు. గడిపల్లిలో 150 ఏళ్ల చరిత్ర కలిగిన శైవత్వం, వైష్ణవత్వం కలిగిన పురాతన ఆలయంలో భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టగా, గోరికొత్తపల్లి సదాశివాలయంలో విద్యుత్ దీపాలతో ఆలయాన్ని ముస్తాబు చేయగా, భక్తులు జాగరణలు చేశారు.

బుద్దారంలో శివ కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యనారాయణ రావు

కాళేశ్వరంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వివేక్ దంపతులు

పూజల్లో పాల్గొన్న భక్తులు

రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

అక్షర దర్బార్, మల్హార్ : రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మహా శివరాత్రిని పురస్కరించుకుని మంథని పట్టణంలోని శ్రీ భిక్షేశ్వర, ఓంకారేశ్వర, శ్రీ శక్తి హనుమాన్ దేవాలయాల్లో శుక్రవారం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం వర్షాలు లేక ప్రజలు కొంత ఇబ్బందులు పడుతున్నారని, ఎక్కడ కూడా తాగునీటి సమస్య రాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని అన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను సాంకేతిక నిపుణులు పరిశీలించిన తర్వాతనే ముందుకు వెళ్తామని చెప్పారు. అనంతరం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని భక్తులకు అందజేశారు. మున్సిపల్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

భక్తులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి

జాతీయ అవార్డు..

అభినందనలు తెలిపిన సంస్థ సీఎండీ ఎన్.బలరాం నాయక్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : మంచిర్యాల జిల్లా జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం జాతీయస్థాయిలో నీటి వినియోగ సామర్థ్యంలో అత్యుత్తమ యూనిట్ గా అరుదైన అవార్డును అందుకుంది. ప్రతిష్టాత్మక కౌన్సిల్ ఆఫ్ ఎన్విరో ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి న్యూఢిల్లీలో జరిగిన ద్వితీయ జాతీయస్థాయి అత్యుత్తమ థర్మల్ ప్లాంట్ల బహుమతి ప్రదానోత్సవ వేడుకలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బెస్ట్ నేషనల్ వాటర్ ఎఫిషియంట్ యూనిట్ అవార్డును అందజేశారు. జాతీయస్థాయిలో 500 మెగావాట్ల పై బడిన సామర్థ్యం గల సుమారు 150 ప్రభుత్వ,ప్రైవేట్ రంగ విద్యుత్ కేంద్రాలలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఈ అవార్డును సాధించడంపై సీఎండీ బలరాం నాయక్, డైరెక్టర్ (ఈఅండ్ఎం) సత్యనారాయణ రావు హర్షం వ్యక్తం చేశారు.

అవార్డు అందజేస్తున్న కౌన్సిల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ప్రతినిధులు

గిరిజనుల్లో అక్షరాస్యత పెంచాలి

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- ములుగులో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ క్యాంపస్ ప్రారంభం
- పాల్గొన్న మంత్రి సీతక్క, ఎంపీ కవిత

సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

అక్షర దర్బార్, ములుగు: గిరిజనుల్లో అక్షరాస్యత శాతాన్ని పెంపొందించడం కోసమే ములుగు జిల్లాలో ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ములుగు మండలం జాకారంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్ లో సమ్మక్క – సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ క్యాంపస్ ను శుక్రవారం కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఎంపీ మాలోతు కవితతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ములుగు గిరిజన ప్రాంతంలో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని ప్రారంభించడం సంతోషంగా ఉందని, ఈ ప్రాంత అభివృద్ధికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో గిరిజనుల అక్షరాస్యత శాతం 49 శాతంగా ఉందని, గిరిజన మహిళల్లో 39 శాతంగా ఉందని చెప్పారు. గిరిజనుల్లో 100 శాతం అక్షరాస్యత పెంచడమే ముఖ్య ఉద్దేశంగా గిరిజన యూనివర్సిటీని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. యూనివర్సిటీ కోసం రూ.889.07 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని, తెలంగాణ ప్రాంతంలో ఉన్నత విద్య ప్రాముఖ్యత, నాణ్యతను మెరుగుపర్చడానికి ఇదొక సువర్ణ అవకాశమని తెలిపారు. 2024– 25 విద్యా సంవత్సరం నుంచి ప్రస్తుతం ఏర్పాటు చేసిన జాకారం యూత్ ట్రైనింగ్ సెంటర్లో రెండు కోర్సులతో తరగతులను ప్రారంభిస్తున్నట్లు కిషన్ రెడ్డి చెప్పారు. యూనివర్సిటీలో 35% ప్రత్యేకంగా గిరిజన విద్యార్థుల కోసం సీట్లను కేటాయించినట్లు తెలిపారు. త్వరలోనే పీఎం నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేయడానికి సన్నాహాలు చేయాలని, నిర్మాణ పనుల కోసం టెండర్ ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు ప్రాంతంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని, ములుగు ప్రాంతం ముఖ్యంగా టూరిజం హబ్ గా మాత్రమే ఉందని, యూనివర్సిటీ ఏర్పాటుతో టూరిజంతో పాటు ఎడ్యుకేషన్ హబ్ గా ఏర్పడుతుందని సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభం కానున్న నేపథ్యంలో స్థానిక గిరిజన యువత ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ములుగు జిల్లా అనేక టూరిజం ప్రాంతాలతో ఉందని, దేశం నలుమూలల నుంచి సందర్శకులు, పర్యాటకులు ఎక్కువ సంఖ్యలో వస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాంతం పై ఎక్కువ దృష్టి పెట్టి మరింత అభివృద్ధి చేయాలని కోరారు. మహబూబాబాద్ ఎంపీ కవిత మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ వనదేవతల పేరు మీద యూనివర్సిటీని ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. యూనివర్సిటీ ఏర్పాటుతో స్థానిక గిరిజన యువతకు విద్య ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ షబరిష్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్ జీ, మాజీ ఎంపీ సీతారాం నాయక్, ఆర్డీవో సత్య పాల్ రెడ్డి, తుకారాం పోరిక, డాక్టర్ వంశీకృష్ణరెడ్డి, హనుమంత రావు, సంజయ్ కుమార్ శర్మ, అభిషేక్ కుమార్,మహమ్మద్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి కిషన్ రెడ్డి

రామప్పలో కేంద్ర మంత్రి పూజలు..

అక్షర దర్బార్, వెంకటాపురం: వెంకటాపురం మండలం పాలంపేట గ్రామంలోని ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కాకతీయుల కట్టడం రామప్ప దేవాలయాన్ని శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సందర్శించారు. ఆలయ అర్చకులు కేంద్రమంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం పాలంపేటలో ప్రసాద్ పథకంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.

ఆరు గ్యారెంటీలను నెరవేర్చాలి

మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

అక్షర దర్బార్, పరకాల : కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తప్పకుండా నెరవేర్చాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన పరకాలలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలును పక్కన పెట్టి పార్టీ ఫిరాయింపులకు పాల్పడడం సిగ్గు చేటని అన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ మీద ఇప్పటికే వ్యతిరేకత మొదలైందన్నారు.

ఇంటర్ విద్యార్థిని అనుమానాస్పద మృతి

అక్షర దర్బార్, హనుమకొండ: హనుమకొండ భీమారంలోని శివాని జూనియర్ కాలేజీలో ఇంటర్ విద్యార్థిని అనుమానాస్పదస్థితిలో మృతి చెందింది. శాయంపేట మండలం గట్లకానిపర్తి గ్రామానికి చెందిన ఎంపీసీ ఫస్టియర్ విద్యార్థిని వలుగుల సాహిత్య గురువారం రాత్రి కాలేజీ బిల్డింగు పైనుంచి దూకినట్లు కళాశాల యాజమాన్యం పేర్కొంది. కాగా, సాహిత్యది హత్య అని మృతురాలి బంధువులు ఆరోపించారు. గురువారం రాత్రి ఘటన జరిగినా శుక్రవారం ఉదయం వరకు తమకు సమాచారం అందించలేదని, నేరుగా పోస్టుమార్టంకు తరలించాక సమాచారం ఇచ్చారని వారు ఆరోపించారు. కళాశాల యాజమాన్యంపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు ఆందోళన కు దిగారు. కేయూ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సింగరేణికి తాడిచర్ల బొగ్గు గని బ్లాక్-2 కేటాయింపు

- అంగీకారం తెలిపిన కేంద్ర ప్రభుత్వం
- ఫలించిన డిప్యూటీ సీఎం కృషి

కేంద్ర మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీఎండీ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సింగరేణిని బలోపేతం చేసేందుకు తాడిచర్ల బ్లాక్–2 బొగ్గు గనిని కేటాయించాలని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు గురువారం సాయంత్రం ఢిల్లీలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద జోషికి విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం విజ్ఞప్తి మేరకు కేంద్రమంత్రి సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారు. త్వరలో సింగరేణి కాలరీస్ కు కేంద్రం నుంచి బొగ్గు గని కేటాయింపునకు సంబంధించిన ముందస్తు అనుమతి లేఖను ఇస్తామన్నారు. తాజా గని కేటాయింపు అంగీకారంతో సింగరేణిలో ప్రతి ఏడాది ఐదు మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి పెరుగనుందని, 30 ఏళ్లలో 182 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలను వెలికి తీసేందుకు అవకాశం ఏర్పడిందని సింగరేణి యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. అదేవిధంగా సింగరేణికి కేటాయించిన ఒరిస్సా రాష్ట్రంలోని నైనీ బ్లాక్ లో బొగ్గు ఉత్పత్తికి అడ్డంకులు తొలగించేందుకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడాలని కేంద్ర మంత్రిని డిప్యూటీ సీఎం కోరగా పరిష్కరిస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. చర్చల్లో డిప్యూటీ సీఎం వెంట సింగరేణి కాలరీస్ చైర్మన్ బలరాం నాయక్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, సింగరేణి డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

చల్లా జ్యోతికి కౌన్సిలర్ల సన్మానం..

అక్షర దర్బార్, పరకాల : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని చల్లా జ్యోతిని పరకాల పట్టణ కౌన్సిలర్లు శనిగరపు రజిని నవీన్, చందుపట్ల సుజాత తిరుపతి రెడ్డి, బండి రమదేవి సారంగపాణి, కో–ఆప్షన్ సభ్యులు ముఫీనా ఫాతిమా హమీద్ సన్మానించారు.

బీజేపీ గెలుపునకు సైనికుడిలా పనిచేయాలి

నర్సంపేట నియోజకవర్గ చేరికల కమిటీ చైర్మన్ డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

అక్షర దర్బార్, నర్సంపేట : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపునకు ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని బీజేపీ నర్సంపేట నియోజకవర్గ చేరికల కమిటీ చైర్మన్ డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు శీలం రాంబాబు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి నర్సంపేట నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి పుల్లా రావు, నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపెల్లి నర్సింహ రాములు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాణాప్రతాప్ రెడ్డి